సింగపూర్‌లో ఉద్యోగాలంటూ చీటింగ్

కన్సల్టెన్సీ నిర్వాహకుడితోపాటు మరో మహిళ అరెస్ట్

సిటీబ్యూరో, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): సింగపూర్‌లో ఉద్యోగాలు, వీసాలు ఇప్పిస్తామంటూ నమ్మిస్తూ మోసాలకు పాల్పడుతున్న ఇద్దరిని నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. డీసీపీ సుదీంద్ర కథనం ప్రకారం.. ఆసిఫ్‌నగర్‌కు చెందిన ఏరువ అభిషేక్‌రెడ్డి గతంలో సింగపూర్‌కు జాబ్ వీసాపై వెళ్లి వచ్చాడు. అదే అనుభవంతో హిమాయత్‌నగర్‌లోని కుబేరా టవర్‌లో జేఎంజేరెడ్డి పేరుతో జాబ్ కన్సల్టెన్సీ ప్రారంభించాడు. ఇతనికి కరీంనగర్‌కు చెందిన తుమ్మ చిన్నమ్మ అనే మహిళ సహకారం అందిస్తోంది. విదేశాల్లో ఉద్యోగాలు కావాలనుకునే వారిని ఆకర్షిస్తూ సింగపూర్‌లో మంచి ఉద్యోగాలిప్పిస్తామని, వీసా, ప్లేస్‌మెంట్ మొత్తం చేయిస్తామంటూ నమ్మిస్తారు. వీరి మాటలు నమ్మి సుమారు 25 మంది వరకు వారిని సంప్రదించగా, నిరుద్యోగుల నుంచి రూ. 83 లక్షల వరకు వసూలు చేశారు. డబ్బులు వసూలు చేసిన తరువాత కన్సల్టెన్సీలో ఉండకుండా, ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకుండా దాటవేత ధోరణిని ప్రదర్శిస్తూ తప్పించుకు తిరుగుతూ తమ కార్యాలయాన్ని అల్వాల్‌కు మార్చారు. బాధితులు నారాయణగూడ, అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లలోనూ ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి ఇద్దరు నిందితులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదులు బృందం రంగంలోకి దిగి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, కారును స్వాధీనం చేసుకున్నారు.

సరదా కోసమే బైక్‌లకు నిప్పు

మలక్‌పేట మెట్రో కింద వాహనాలను తగులబెట్టిన నిందితుడు అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ రాజు

మలక్‌పేట, డిసెంబర్ 8: మలక్‌పేట మెట్రో స్టేషన్ కింద బైక్‌లు తగులబెట్టిన నిందితుడిని ఆదివారం చాదర్‌ఘాట్ పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసుకు సంబంధించిన వివరాలను ఇన్‌స్పెక్టర్ రాజు వెల్లడించారు. ముంబై నగరం, మదీనా మసీదు ఈస్ట్ జోగేశ్వరీ ప్రాంతానికి చెందిన జాకీర్ మహ్మద్ అలియాస్ ఫాంటా(32).. 8 సంవత్సరాల క్రితం నగరానికి వచ్చి చాదర్‌ఘాట్‌లో కూలీపనులు చేసుకుంటూ మలక్‌పేట మెట్రో స్టేషన్‌వద్ద ఫుట్‌పాత్‌పై పడుకుంటున్నాడు. మద్యానికి, దురలవాట్లకు అలవాటు పడి.. సరదా కోసం వాహనాలను తగులబెట్టి సంతృప్తిని పొందుతాడు. అందులో భాగంగానే ఈ నెల 6న మలక్‌పేట మెట్రో స్టేషన్ మెట్లకింద పార్కుచేసిన ఐదు ద్విచక్ర వాహనాలకు నిప్పంటించాడు. ఘటనానంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, మెట్రో స్టేషన్‌వద్ద సీసీ పుటేజీలను పరిశీలించి నిందితుడిని గుర్తించారు. నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్స్ సహాయంతో పోలీసులు ఆదివారం ఉదయం అక్బర్‌బాగ్ ఎక్స్ రోడ్‌వద్ద నిందితుడు జాకీర్ మహ్మద్‌ను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నేరాన్ని ఒప్పుకోవడంతో అతడిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. కాగా.. నిందితుడు గతంలో కూడా డబీర్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇలాగే వాహనాలను తగులబెట్టినాడని పోలీసులు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★SLNS Jewellary Work: అన్ని బ్యాంకులు మరియు Pvt. Finance కంపెనీలలోని మీ Gold విడిపించి, ప్రస్తుత మార్కెట్ ధరకు కొనబడును. Ph: 6309617426. NT-339397

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326601

CHITS & DEPOSITS

★కపిల్ చిట్స్ (Since 45 years)లో 5 లక్షలు, 10, 25, 50 లక్షలు & 1 Crore చిట్స్ కలవు. 10 Months & 20 Months కమిట్‌మెంట్. ఫోన్: 8464919899. NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 8074327715. NT-326901

మహాదేవ టూర్స్

★మహాదేవ టూర్స్: కాశీయాత్ర-17/02, 02/03, ముక్తినాథ్-14/03, చార్‌ధామ్-04/05. సంప్రదించండి @ 9676637578. NT-326611

PLOT FOR SALE

★కేవలం 2 లక్షలు 121 గజాల ప్లాట్. డౌన్ పేమెంట్ 51 వేలు, EMI 6 వేలు 25 నెలలు. మహోగని మరియు అంజీరా మొక్కలతో @ నారాయణఖేడ్. 9182841420. NT-326810

FLAT FOR SALE

★Premium Residential Flats Ready @ Somajiguda 3 BHK, 2200 Sft., 95 yards UDS, E/F, Gym, Children Play, 2 Car Parks, 2 Minutes Metro & MMTS Trains. Ph: 7411588999. NT-326902

WANTED

jobs Apply Now!

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + ఫుడ్ + వసతి. స్టేషన్ నుండి లేదా గ్రామ సర్పంచ్ నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J.Murthy, 9849079995, 7386173670. NT-339207

★హైదరాబాద్ పరిసర ప్రాంతాలలో పని చేయుటకు "BLUE DART" కొరియర్ సంస్థకు ''డెలివరీ బాయ్స్'' కావలెను. Own వెహికల్ + Driving Licence must. Contact: 7287866961. NT-339206

CHANGE OF NAME

★I, SUMITRA VEERLA, W/o. GANGINENI SANJEEV KUMAR, AND R/o. 6-26, FNo. 308 JP NIVAS Nacharam Hyd TS after marriage I have Changed My Name to GANGINENI ANJALI SUMITHRA NT-327108

★I, SAGANTI DEVI PADMAVATHI W/o SAGANTI SUBBA REDDY H.No. 2-2-131/158/1, Machha Bolarum, Dharmareddy Colony, Alwal, Hyderabad -T.G.have Changed My name as SAGANTI BABY PADMAVATHI all purposes NT-326906

★I, M.Jyothi D/o M.Sathyanarayana Goud R/o. Plot No. 150 S/P, Midhani Colony, Injapur, Hayathnagar-501510, R.R.Dist, Telangana State, India have changed/ Corrected my name and shall hereafter be Known as Nadimpally Jyothi Goud NT-326906

★I, MASSRATH FATIMA MOHD ASHFAQ HASMANI W/o MOHD ASHFAQ MOHD FAROOQ HASMANI R/o H.no: 5-6-266, Aghapura, Nampally,Hyd. passport bearing no. T6960041 hereby change my name MASSRATH FATIMA to MASSRATH FATIMA MOHD ASHFAQ HASMANI for All future Purposes NT-326848

★I, Gayathri Shankar, W/o V. Shankar, doing Physiotherapy Practice, R/o. H.No. 34-4/43/103, Mahaan Nivas, Raghavendra colony, Ammuguda, Sainikpuri, Hyderabad, Telangana-500094. have Changed My Name from Gayathri Shankar to M. Gayathri Shankar for all purposes NT-338975

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన పద్ధతి... మీ "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

ఫోన్ లేదా మెయిల్: "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్ కార్యాలయం, 49-3-462, 17, 3 & 4, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34 Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L: 9182777125
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
ఉప్పల్, తార్నాక : 9182777806
అమీర్‌పేట్, పేరేడ్‌పల్లి : 9182777126
B.N.రెడ్డి నగర్, హయత్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

పోలీస్ వైఫల్యాన్ని కప్పిపుచ్చారా..?

- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఎన్నో అనుమానాలు..!
- సమాచారం ఇచ్చినా పట్టించుకోలేదా..!
- సినీ హీరోను అరెస్ట్ చేస్తారా..?

సిటీబ్యూరో, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ): పుష్ప-2 సినిమా ప్రీ రిలీజ్ సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో పోలీసుల వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి శతవిధాలా ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సినిమా ప్రీ రిలీజ్ సందర్భంగా సినీ హీరో ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని సంధ్య థియేటర్‌కు వస్తున్నారనే సమాచారాన్ని ఇచ్చి, అందుకు తగ్గ బందోబస్తును ఏర్పాటు చేయాలని కోరేందుకు వెళ్లిన వారికి సమయం కేటాయించలేదనే విషయం బయటకు పొక్కకుండా ఉండేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసులు మాత్రం మాకు ఎలాంటి సమాచారం థియేటర్ యజమాన్యం నుంచి రాలేదని, దీనికి థియేటర్ యజమాన్యంతో పాటు సినీ హీరోనే బాధ్యత వహించాలంటూ కేసు నమోదు చేసి, సినీ హీరో మినహా థియేటర్ మేనేజ్‌మెంట్‌కు చెందిన ముగ్గురిని తాజాగా అరెస్ట్ చేశారు.

నిఘా ఏమైంది...!

ప్రీ రిలీజ్‌తో పాటు ఒకో టిక్కెట్ ధర రూ. 800 విక్రయించుకునేలా థియేటర్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. సినిమా థియేటర్ ప్రీ రిలీజ్ రాత్రి 9.30 గంటలకు ఉంటే సాయంత్రం 6 గంటల నుంచే ప్రేక్షకులు థియేటర్ వద్దకు చేరుకుంటూ రాత్రి 8 గంటల వరకే భారీ స్థాయిలో వచ్చేశారు. థియేటర్ సామర్థ్యం 1200 మాత్రమే. వేల సంఖ్యలో సినీ ప్రేక్షకులు థియేటర్ పరిసరాల్లో గుమిగూడి ఉన్నారు. ఈ విషయాన్ని పోలీసులు ఎందుకు గుర్తించలేదు. అయితే అప్పటికే 10 మంది కంటే ఎక్కువగా సిబ్బంది లేరని సమాచారం. భారీ సంఖ్యలో ప్రేక్షకులు అక్కడకు వచ్చిన విషయం తెలిసినా కూడా స్థానిక పోలీసులు, ఆయా డివిజన్, జోన్ అధికారులు వెంటనే ఎందుకు అప్రమత్తం కాలేదనే విమర్శలు వస్తున్నాయి. ఘటన స్థలంలో ఉన్న పోలీస్ సిబ్బంది తొక్కిసలాటలో గాయపడ్డ బాలుడికి సీపీఆర్ నిర్వహించి శభాష్ అన్పించుకున్నారు. అయితే.. ఆ ఘటన జరగడానికి మాత్రం అధికారుల నిర్లక్ష్యం బయట పడకుండా ఉండేలా స్థానిక పోలీస్ అధికారులు వేగంగా పావులు కదిపారనే ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా వేడుకలు నిర్వహిస్తుంది. ఈ సమయంలో పోలీసుల వైఫల్యంతోనే సినిమా థియేటర్‌లో తొక్కిసలాట జరిగిందనే విషయం బయట ప్రచారం జరిగితే ఉన్నతాధికారులు విషయాన్ని సీరియస్‌గా తీసుకునే అవకాశాలుంటాయి. ఈ పరిస్థితి రాకుండా ఉండేలా స్థానిక అధికారులు పక్కా ప్లాన్ వేశారని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

'ముషీరాబాద్'కు ఎందుకు తీసుకెళ్లారు?

శనివారం రాత్రి చిక్కడపల్లి పోలీసులు సంధ్య థియేటర్‌లో పనిచేసే కొందరిని అదుపులోకి తీసుకొని ముషీరాబాద్ ఠాణాకు తరలించినట్లు తెలిసింది. సిబ్బంది కుటుంబ సభ్యులు ముషీరాబాద్ పీఎస్ వద్దకు వెళ్లి ఆందోళన వ్యక్తం చేయడంతో వారిని చిక్కడపల్లి ఠాణాకు తరలించినట్లు సమాచారం. చిక్కడపల్లి పోలీసులు థియేటర్ సిబ్బందిని అదుపులోకి తీసుకొని ఎందుకు ముషీరాబాద్‌కు వెళ్లారు... నేరుగా చిక్కడపల్లి ఠాణాకు ఎందుకు వెళ్లలేదనే పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలాఉండగా.. ఈ కేసులో నిందితుడిగా ఉన్న సినిమా హీరో అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేస్తారా? అని పోలీసులను ప్రశ్నిస్తే దాటవేత ధోరణి ప్రదర్శించారు.

తొక్కిసలాట కేసులో ముగ్గురు అరెస్ట్

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రమేశ్‌కుమార్

చిక్కడపల్లి, డిసెంబర్ 8 : పుష్ప-2 ప్రీ రిలీజ్ సందర్భంగా సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటన కేసులో ముగ్గురు వ్యక్తులను చిక్కడపల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం సాయంత్రం చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ రమేశ్ కుమార్ వివరాలు వెల్లడించారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాట ఘటనలో థియేటర్ ఏడు మంది యజమానుల్లో ఒకరైన సందీప్‌ను , థియేటర్ సీనియర్ మేనేజర్ నాగరాజు, అప్పర్ లోయర్ బాల్కనీ చూసుకునే మేనేజర్ విజయ్ చందర్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ముందుగా పోలీసులకు సమాచారం ఇవ్వకపోవడంతో ఈ ఘటన జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్, ఎస్సై మైనిక పాల్గొనారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి

రామకృష్ణ(ఫైల్)

చర్లపల్లి, డిసెంబర్ 8 : వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. ఈ సంఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. జనగాం జిల్లా పాలకుర్తి మండలం, బొమ్మెర గ్రామానికి చెందిన దేవసాని శ్రీహరి కుటుంబ సభ్యులతో కలిసి వైష్ణవి ఎన్‌క్లేవ్ వాసవి శివనగర్‌కు వచ్చి నివాసముంటున్నాడు. ఇతని కుమారుడు దేవసాని రామకృష్ణ(31) ఉప్పల్‌లోని స్టాక్ మార్కెట్‌లో పనిచేస్తున్నాడు. ఈ నెల 7న తన స్నేహితుడికి సంబంధించిన ద్విచక్రవాహనం (టీఎస్08 హెచ్‌డీ 7968)పై బయటకు వెళ్లి తిరిగి వస్తుండగా కాప్రా కాల్ పబ్లిక్ స్కూల్ వద్ద అతివేగంగా దూసుకువచ్చిన ప్యాగో ఆటో (టీఎస్08 యూసీ 1845) బైక్‌ను ఢీకొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు, వాహనదారులు అతడిని మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. తలకు బలమైన గాయాలు కావడంతో వైద్యశాలలో చికిత్స పొందుతూ రామకృష్ణ మృతి చెందాడు. దీంతో పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మరో ఘటనలో ..

నవనీతన్(ఫైల్)

కాప్రా డివిజన్, సాయిబాబా ఆఫీసర్స్ కాలనీలో నివాసముండే నవనీతన్(48)ప్రైవేట్ ఉద్యోగి. ఆదివారం నవనీతన్.. బైక్(టీఎస్10 ఈయూ 6355)పై వస్తుండగా కాప్రా, నేతాజీ నగర్ వద్ద అదుపు తప్పి కిందపడి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి అతడిని పరిశీలించగా మృతి చెంది ఉన్నాడు. ఈ మేరకు కుషాయిగూడ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రూ.4500 కోట్ల బకాయిలు విడుదల చేయాలి

బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ

కాచిగూడ, డిసెంబర్ 8: ప్రభుత్వం రూ.4500 కోట్ల ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం కాచిగూడలో విద్యార్థుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యతో కలిసి ఫీజు బకాయిలు విడుదల చేయాలని, స్కాలర్‌షిప్‌లు రూ.5,500 నుంచి రూ.15 వేలకు పెంచాలని సీఎం రేవంత్ రెడ్డికి లేఖను ఫ్యాక్స్‌లో పంపించారు. అనంతరం విలేకరులతో రామకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్రంలో 16 లక్షల మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు మూడేళ్లుగా ఫీజులు చెల్లించడంలేదని పేర్కొన్నారు. బకాయిలు చెల్లించకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్లను ఇవ్వడం లేదని ఆరోపించారు.

తెలంగాణ స్క్వాష్ రాకెట్ అసోసియేషన్ కార్యవర్గం

హైదరాబాద్ ఆట ప్రతినిధి డిసెంబర్ 8 : తెలంగాణ స్క్వాష్ రాకెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా బి.రవి, ప్రధాన కార్యదర్శిగా వంశీనాథ్, కోశాధికారిగా అరవింద్ కుమార్ శెట్టిలు ఎన్నికయ్యారు. ఆదివారం నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన తెలంగాణ స్క్వాష్ రాకెట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో పది జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు స్క్వాష్ రాకెట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎన్నికల పర్యవేక్షకులు పి.మురళీధరన్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రంగారెడ్డి జిల్లా క్రీడా అధికారి ఇ.వెంకటేశ్వర్ రావు నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీనియర్ ఉపాధ్యక్షులుగా బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, కె.శ్రీనివాస్, సాయి కుమార్, ఎస్.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా వి.వంశీనాథ్, కోశాధికారిగా అరవింద్ కుమార్ శెట్టి, కార్యదర్శులుగా నాగ సుబ్రహ్మణ్యం, డాక్టర్ ఎస్.రామ్ రెడ్డి, సభ్యులుగా కె.శ్రీశైలం, జి.పూర్ణిమ, జె.వెంకటేశం, ఆర్యదీవిడిలను ఎన్నుకున్నారు.

నెట్‌బాల్ చాంప్ బద్రుకా కాలేజ్ ఆఫ్ కామర్స్ జట్టు

ఓయూ అంతర్ నెట్‌బాల్ చాంప్ విజేతలతో ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేశ్ కుమార్

హైదరాబాద్, ఆట ప్రతినిధి డిసెంబర్ 8 : ఉస్మానియా యూనివర్సిటీ అంతర్ కళాశాలల నెట్‌బాల్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను బద్రుకా కాలేజ్ ఆఫ్ కామర్స్ పురుషుల జట్టు సొంతం చేసుకుంది. ఆదివారం అవంతి కళాశాలలో జరిగిన ఫైనల్స్‌లో బద్రుకా కాలేజ్ ఆఫ్ కామర్స్ పురుషుల జట్టు 11-6 స్కోర్ తేడాతో సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల జట్టుపై విజయం సాధించింది. విజేతలకు ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ జి.నరేశ్‌రెడ్డి, ఓయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫ్యాకల్టీ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేశ్ కుమార్, ఓయూ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ బి.సునీల్ కుమార్, బీఓసీ కార్యదర్శి కె.దీప్లా తదితరులు ట్రోఫీని అందజేశారు.

లైబ్రేరియన్ ఉద్యోగాలను భర్తీ చేయాలి

ఎమ్మెల్యే కూనంనేనికి లైబ్రరీ సైన్స్ నిరుద్యోగుల వినతి

హిమాయత్‌నగర్, డిసెంబర్ 8: రాష్ట్రంలోని గ్రంథాలయాలలో ఖాళీగా ఉన్న లైబ్రేరియన్ ఉద్యోగాలను భర్తీ చేసే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని ఆదివారం హిమాయత్ నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావును లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ అభ్యర్థులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. గ్రంథాలయ శాఖ సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని కోరారు. అంశంను సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగాల భర్తీ కోసం తన వంతు కృషి చేస్తానని కూనంనేని సాంబశివ రావును హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి.సత్యప్రసాద్, తెలంగాణ లైబ్రరీ సైన్స్ నిరుద్యోగ సంఘం కన్వీనర్ ఆకుల సాయిలు,సభ్యులు ఎం.మంజుల, సుమన్, ఎం.రాము, ఎస్.ప్రశాంత్, ఎస్.శివ, సిద్దుల శివ, బాలబ్రహ్మం పాల్గొన్నారు.

విద్యాభారతి అఖిల భారత సమావేశాలు

సిటీబ్యూరో, డిసెంబర్ 8 (నమస్తే తెలంగాణ) : విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ ఆధ్వర్యంలో బండ్లగూడ జాగీరులోని శారదా ధామంలో శనివారం అఖిల భారతీయ సమావేశాలు జరిగాయి. ప్రచార విభాగం, అఖిలేఖాగార్ (డాక్యుమెంటేషన్) విభాగాల నుంచి దాదాపుగా దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ప్రతినిధులు విచ్చేశారు. గత ఏడాది కాలంలో నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర్ చామర్తి ఉమామహేశ్వర రావు, కార్యదర్శి ఆయాచితుల లక్ష్మణరావు అతిథులుగా విచ్చేశారు. కుటుంబ ప్రబోధన, పర్యావరణం, సామాజిక, నాగరిక కర్తవ్య బోధ, స్వబోధ అనే ఐదు రకాల పంచ పరివర్తన మీద ప్రత్యేకంగా చర్చించారు.

ఎమ్మెల్సీ కవితను మర్యాదపూర్వకంగా కలిసిన పాతబస్తీ బీఆర్ఎస్ నాయకులు పంకజ్ షిండే

ఎమ్మెల్సీ కవితను కలిసిన పాతబస్తీ నేతలు

అబిడ్స్, డిసెంబర్ 8: పాతబస్తీ లాల్ దర్వాజకు చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు పంకజ్ షిండే.. ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో ఆదివారం కలిసి పాత బస్తీలో పార్టీ పటిష్టతపై చర్చించారు. పాతబస్తీలో పార్టీని పటిష్ట పర్చి తిరిగి అధికారంలోకి వచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడటంతో పాటు అనేక సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని వివరించారు. గ్రామ, గ్రామాన రహదారుల అభివృద్ధి, వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయడంతో పాటు రైతు పక్షపాత ప్రభుత్వంగా రైతులకు రైతు బంధు, రైతు బీమా వంటి అనేక పథకాలను తీసుకు వచ్చిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకే దక్కిందన్నారు.

పేకాట శిబిరంపై దాడి..13 మంది అరెస్ట్

బంజారాహిల్స్, డిసెంబర్ 8: ఓ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్‌ను అద్దెకు తీసుకుని పేకాట శిబిరం నిర్వహిస్తున్న నిర్వాహకుడితో సహా 13మంది పేకాటరాయుళ్లను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బంజారాహిల్స్ రోడ్ నం.4లోని ఓ అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్‌ను అద్దెకు తీసుకుని పేకాట శిబిరం నిర్వహిస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు శనివారం రాత్రి ఆ ఫ్లాట్‌పై దాడిచేసి.. నిర్వాహకుడు సాయిరామ్‌తో పాటు పేకాడుతున్న మాతంగి నాగేశ్, మహ్మద్ ఫారూఖ్ హైదర్, కామిరెడ్డి వాసుబాబు, సయ్యద్ అహ్మద్, ముతమ్ అజయ్, కె.నర్సింహారెడ్డి, ఎన్.శ్రీనివాస్‌గౌడ్, ఎం.సంపత్‌కుమార్, ఆర్.భాస్కర్, కామిరెడ్డి వెంకటేశ్వర్లు, కె.నాగబాబు, ఎ.మార్కండేయులులను అరెస్ట్ చేశారు. వారి వద్దనుంచి రూ.1,00,580 నగదుతో పాటు 9 మొబైల్ ఫోన్లు, పేకాట కార్డులు స్వాధీనం చేసుకున్నారు. వీరిపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఔటర్‌పై గుర్తు తెలియని వ్యక్తి మృతి

మేడ్చల్, డిసెంబర్ 8 : ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం...ఆదివారం తెల్లవారుజామున పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఔటర్‌రింగ్ రోడ్డుపై 6వ నంబర్ ఎగ్జిట్‌కు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుక్కు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం తరలింపు.. ఇద్దరు అరెస్ట్

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 8: ద్విచక్రవాహనాలపై రేషన్ బియ్యంను తరలిస్తూ.. డంప్ చేస్తున్న ఇద్దరిని ఘట్‌కేసర్ పోలీసులు అరెస్ట్ చేసి, బియ్యాన్ని స్వాధీనం చేసుక